



# ఎల్లో సింగం
YELLOW SINGAM
డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి
సంపుటి: 1 | సంచిక: 201 | పేజీలు 11 | వెల 4/- | సోమవారం 21 జూలై 2025




# మాచర్ల పోరాటయోధుడు శేషగిరిరావు కన్నుమూత

## - సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సంతాపం



- ఆయన కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన సీఎం చంద్రబాబు
- మీ తండ్రి సేవలు మరువలేనివి: సీఎం
- వారి ఆత్మకు శాంతి చేకూరాలి: లోకేష్
- శేషగిరిరావు మృతికి జిల్లావ్యాప్తంగా నివాళులు

**అమరావతి, జూలై 20(ఎల్లో సింగం):** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని పాల్వాయిగేట్ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నంబూరి శేషగిరిరావు ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. పార్టీకి అంకితభావం కలిగిన కార్యకర్తగా, రాజకీయాల కన్నా విలువలకు పెద్దపీట వేసిన నిజాయితీ గల నాయకుడిగా శేషగిరిరావు ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. ఆయన మృతి పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శేషగిరిరావు కుమారుడు, కుమార్తెతో ఫోన్ ద్వారా మాట్లాడిన సీఎం, వారి కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గతంలో ఆయనకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండేవని వివరంగా విచారణ చేశారు. "మీ తండ్రి తెలుగుదేశం పార్టీ కోసం చేసిన త్యాగాలు మరువలేనివి. అలాంటి నాయకుడిని కోల్పోవడం బాధాకరం," అంటూ ఓదార్చారు. వారి పిల్లల చదువు, భవిష్యత్తు విషయంలో అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

గత ఎన్నికల సమయంలో పాల్వాయిగేట్ పోలింగ్ బూత్ వద్ద చోటుచేసుకున్న వైసీపీ అరాచకాలను ధైర్యంగా ఎదుర్కొంటూ శేషగిరిరావు చేసిన పోరాటాన్ని గుర్తు చేస్తూ, సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికలో ఆయన ఫొటోలను షేర్ చేస్తూ నివాళులు అర్పించారు. "పసుపు జెండా చేతబట్టి రౌడీయిజానికి తలొగ్గకుండా పోరాడిన వీరుడు శేషగిరిరావత్తు. ఆయన చూపిన ధైర్యం పార్టీకి స్ఫూర్తిగా నిలిచింది," అని పేర్కొన్నారు.

అలాగే మంత్రి నారా లోకేష్ కూడా శేషగిరిరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. "ఎన్నికల సమయంలో ఫ్యాక్షన్ రాజకీయాలను ఎదుర్కొంటూ ఆయన చూపిన తెగువ నాకు ఇంకా గుర్తుంది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబానికి పార్టీ పూర్తి మద్దతుగా నిలుస్తుంది," అని తెలిపారు. పల్నాడు జిల్లాలో టీడీపీ శ్రేణులు, శేషగిరిరావు సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తున్నారు.

## మంత్రి సుభాష్ చొరవతో పాతికేళ్ల సమస్యకు మోక్షం



- 25 ఏళ్ళకు పైగా ఉన్న కుల ధ్రువీకరణ సమస్య పరిష్కారం
- హమ్మయ్య మా కులం ఏంటో ఇన్నాళ్లకు తెలిసింది అంటూ ఆనందం వ్యక్తం చేసిన బాధితులు
- మంత్రి సుభాష్ చేతుల మీదుగా కుల ధ్రువీకరణ పత్రాలు అందజేత

## మిథున్ అరెస్ట్‌తో ప్రజల హర్షధ్వానాలు

- పెద్దిరెడ్డి కుటుంబ అక్రమాలన్నీ ఒక్కోటి బయటకు వస్తున్నాయి
- గత 5 ఏళ్ళు చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబం చేయని అక్రమాలు లేవు
- ఇవాల మిథున్ రెడ్డి, రేపు పెద్దిరెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి
- తప్పు చేసిన ఎవరికైనా చట్ట ప్రకారం శిక్ష తప్పదు
- తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన బాబు

# తలసీమియాపై నడక.. సమాజానికి సందేశం

## "మీ మద్దతే మా బలం" అని ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలను ప్రశంసించిన సీఎం చంద్రబాబు

- తలసీమియా బాధితులకు ఎన్టీఆర్ ట్రస్ట్ తోడుగా
- తలసీమియాపై అవగాహనకు విశాఖ రన్ స్ఫూర్తి
- ప్రజల మద్దతుతో సేవా మార్గంలో ఎన్టీఆర్ ట్రస్ట్

*తలసీమియా బాధితుల బాధలను తీర్చేందుకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ముందుకొచ్చింది. సేవా దృక్పథంతో చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. విజయవాడలో యుఫోరియా మ్యూజికల్ నైట్, విశాఖ బీచ్ రోడ్డులో తలసీమియా రన్ వంటి కార్యక్రమాల ద్వారా సామాజిక చైతన్యం పెరుగుతోందని, బాధితులకు మద్దతు పెరుగుతోందని చెబుతున్నారు.*





## దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసిన మంత్రి
- అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు స్థలాలు మంజూరు
- ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ శత శాతం అమలు చేసాం




## మంత్రి సుభాష్ చొరవతో

# పాతికేళ్ల సమస్యకు మోక్షం



- 25 ఏళ్లకు పైగా ఉన్న కుల ధ్రువీకరణ సమస్య పరిష్కారం
- హమ్మయ్య మా కులం ఏంటో ఇన్నాళ్లకు తెలిసింది అంటూ ఆనందం వ్యక్తం చేసిన బాధితులు
- మంత్రి సుభాష్ చేతుల మీదుగా కుల ధ్రువీకరణ పత్రాలు అందజేత

**రామచంద్రపురం, జూలై 20(ఎల్లో సింగం):**
ఇదొక విచిత్రమైన సంఘటన.. ఒక వర్గానికి చెందిన చాలా కుటుంబాలు తాము ఏ కులానికి చెందిన వారమో చెప్పుకునే పరిస్థితి లేని దుస్థితి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందలేని నిస్సహాయ స్థితి. ఇది ఎక్కడో మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో అనుకుంటే పొరపాటు. రామచంద్రపురం నియోజవర్గంలోని ద్రాక్షారామ గ్రామపంచాయతీ పరిధిలోని మండాలమ్మ పేట కొత్త కాలనీకి చెందిన మందుల కులమునకు చెందిన వీరు అనేక సంవత్సరాలుగా ద్రాక్షారామ గ్రామంలో నివసిస్తున్నారు. వీరి ప్రధాన వృత్తి ఆయుర్వేద మందులను తయారు చేసే అమ్ముకోవడం అందువల్ల వీరిని మందులోళ్ళు అని పిలిచేవారు.

ప్రస్తుత కాలంలో వీరు ఉపాధి నిమిత్తం తల వెంట్రుకలు కొనడం, టీవీ కవర్లు అమ్మడం వంటి చిన్న చిన్న తదితర పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి అనేక సంవత్సరాలుగా కుల ధ్రువీకరణ పత్రాలు లేవు. వీరికి చదువు లేకపోవడం, కుల దృవీకరణ పత్రాలు సంబంధించిన సరైన అవగాహన లేక వీరు కొంతమంది రాజకీయ నాయకులు, మధ్యవర్తులు మాటలు నమ్మి తమకు ఎస్టీ సర్టిఫికెట్లు వస్తాయని చెప్పటంతో ఆ మాటలు నమ్మి ఆ విధమైన కుల ధ్రువీకరణ పత్రములు లేకుండానే ఇన్నాళ్లు బ్రతికేశారు. ఈ సమస్యను ద్రాక్షారామం సర్పంచి కొత్తపల్లి అరుణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు. విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న మంత్రి సుభాష్ రామచంద్రపురం ఆర్డిఓ, రెవిన్యూ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఏ కుల ధ్రువీకరణ పత్రం లేకపోవడంతో వీరంతా ప్రభుత్వ పథకాల కోసం ఆశతో అర్జీలు పెట్టుకొనే వారు.. కానీ ఎలాంటి ప్రయోజనం లేక ఇబ్బందులు పడుతున్నారని గమనించిన మంత్రి సుభాష్ తక్షణ చర్యలు గైకొన్నారు. వీరంతా కేంద్ర ప్రభుత్వ గెజిట్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రూప్ ఏ లో, సీరియల్ నెంబర్ 36 లో ప్రకటించిన దాని ప్రకారం మందుల BC-A 38 (155) చెందినవారని గెజిట్ ప్రకారం గుర్తించి వీరందరికీ BC-A కుల ధ్రువీకరణ పత్రము జారీ చేశారు. ఆదివారం కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన వారంతా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను కలిసి ఆయన చేతుల మీదుగా కుల ధ్రువీకరణ పత్రాలు అందుకున్నారు. తమకు కుల ధ్రువీకరణ పత్రాలు అందడంతో తమ పిల్లల చదువులు, వృద్ధులకు వృద్ధాప్య పింఛన్లు, అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులం అయ్యామంటూ మంత్రి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యను చెప్పిన వెంటనే తక్షణం పరిష్కారం చేసిన మంత్రి సుభాష్ కు, ఆర్డీవోకు, తహసిల్దార్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణరామారావుకు ఆనందభాష్పాలతో కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో

# వైద్య రంగం బలోపేతం

- వైద్య రంగానికి డాక్టర్స్ మూల స్తంభాలు
- ప్రజలకు ఉత్తమ సేవలు అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండండి
- హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ స్థాపనకు కదలిరండి
- నెల్లూరు ఎంపీ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు, జూలై 20(ఎల్లో సింగం):**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వైద్యరంగం బలపేతం అవుతుందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నెల్లూరు ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్స్ వైద్య రంగానికి మూల స్తంభాలని, వారి సేవలు ఎప్పుడూ అమూల్యమన్నారు. కోవిడ్ 19 సమయంలో డాక్టర్లు అందించిన సేవలు ప్రతి ఒక్కరికి గుర్తేనన్నారు. సమాజం ఆరోగ్యంగా ఉంటుందంటే కారణం వైద్యుల సేవలేనని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెల్తి, వెల్తి హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధన దిశగా పనిచేస్తున్నారని, అందులో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి నియోజకవర్గంలో 200- 300 పడకలున్న ఆసుపత్రిను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారని చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ల సేవలను గుర్తించుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నెల్లూరు ప్రెసిడెంట్ అమరేంద్రనాథ్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఏపీ ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ జెడ్ శివప్రసాద్, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మిథున్ అరెస్ట్‌తో ప్రజల హర్షధ్వానాలు

- పెద్దిరెడ్డి కుటుంబ అక్రమాలన్నీ ఒక్కోటి బయటకు వస్తున్నాయి
- గత 5 ఏళ్ళు చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబం చేయని అక్రమాలు లేవు
- ఇవాల మిథున్ రెడ్డి, రేపు పెద్దిరెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి
- తప్పు చేసిన ఎవరికైనా చట్ట ప్రకారం శిక్ష తప్పదు
- తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన బాబు




**మదనపల్లె, జూలై 20(ఎల్లో సింగం):**
వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్‌తో వైసీపీ పాలనలో కల్తీ మద్యం తాగి చనిపోయిన వారి కుటుంబాలన్నీ హర్షం వ్యక్తం చేస్తున్నాయని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు అన్నారు. ఆదివారం రాజంపేట టీడీపీ కార్యాలయంలో రాయలసీమ జనసేన కన్వీనర్ రాందాస్ చౌదరితో కలిసి శ్రీరామ్ చినబాబు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ.. పెద్దిరెడ్డి కుటుంబ అక్రమాలన్నీ ఒక్కోటి బయటకు వస్తున్నాయి. గత 5 ఏళ్ళు చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబం చేయని అక్రమాలు, అరాచకాలు లేవు. ఇవాల మిథున్ రెడ్డి జైలు కెళ్ళారు, రేపు పెద్దిరెడ్డి, ద్వారకనాథ్ రెడ్డిలు కూడా జైలుకెళ్లక తప్పదు. కూటమి ప్రభుత్వం ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలకు పాల్పడం లేదు. తప్పు చేసిన ఎవరికైనా చట్ట ప్రకారం శిక్ష తప్పదని శ్రీ రామ్ చినబాబు అన్నారు. ఈ మీడియా సమావేశంలో పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మెన్ జంగాల శివరామ్, మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, పసుపులేటి శ్రీనివాసులు, కాశీ శ్రీరామ్, ఎస్టీ సెల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు మూడే పిల్ల స్వామి నాయక్, బీజేపీ నాయకులు బండి ఆనంద్, మఠం కిరణ్, తెలుగు యువత నాయకులు అరుణ్ నాదెండ్ల, మహబూబ్ ఖాన్, బండి అమర, పసుపులేటి వర ప్రసాద్, కొత్తిళ్ల చంటి, వాసు, బీజేపీ యువ నాయకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ వ్యక్తి మహమ్మద్ రఫీ: ఎంపీ వేమిరెడ్డి

*- రఫీ పాటలు ఉంటే సినిమా హిట్టే*




**నెల్లూరు, జూలై 20(ఎల్లో సింగం):**
ప్రముఖ గాయకులు స్వర్గీయ మహమ్మద్ రఫీ దేశం గర్వించదగ్గ వ్యక్తి అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరులోని టౌన్ హాలులో మహమ్మద్ రఫీ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన యాద్-ఏ-రఫీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సింగర్స్ పాడిన పాటలకు ఎంపీ వేమిరెడ్డి ముగ్ధులయ్యారు.

ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ.. 32 ఏళ్లుగా యాద్-ఏ-రఫీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మహమ్మద్ రఫీ కల్చరల్ అకాడమీ ప్రతినిధులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా జావెద్‌కి కృతజ్ఞతలు చెప్పారు. 1950-70 మధ్య మహమ్మద్ రఫీ పాటలు పాడితే ఆ సినిమా హిట్ అయ్యేదని, అంతలా ఆయన ప్రభావం ఉంటుందన్నారు. ఆయన మరణించి 45 ఏళ్లు అవుతున్నా.. మనం ఇంకా గుర్తు పెట్టుకున్నామంటే ఆయన గొప్పదనం అలాంటిదని గుర్తు చేసుకున్నారు. తన పాటలతో దేశంలో అన్ని ప్రాంతాల్లో అభిమానులను సంపాదించుకున్న రఫీని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే గొప్ప సింగర్ కిషోర్ కుమార్ పాటలకు సంబంధించిన ఏవైనా కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తామని ముందుకు వస్తే తాను సపోర్ట్ చేస్తానని వెల్లడించారు. ఇద్దరినీ గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.


## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం

**- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**
**- దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసిన మంత్రి**
**- అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు స్థలాలు మంజూరు**
**- ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది**
**- ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ శత శాతం అమలు చేసాం**

టెక్కలి, జూలై 20(ఎలో సింగం):
దివ్యాంగుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్నట్లు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆదివారం టెక్కలి ఎంపీడీవో కార్యాలయంలో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ దివ్యాంగుల జీవితాలను సులభతరం చేయడానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. బ్యాటరీ మూడు చక్రాల వాహనాలు, వినికిడి యంత్రాలు, కృత్రిమ కాళ్లు వంటి ఉపకరణాల కోసం సుమారు రూ.3.50 కోట్ల నిధులను ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్) కింద కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మంజూరు చేయడం హర్షణీయమని ఆయన అభినందించారు.

టెక్కలి డివిజన్‌లోని ఆల్.ఇన్.కో సంస్థ తయారు చేసిన రూ.73 లక్షల విలువైన 352 ఉపకరణాలను దివ్యాంగులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా దివ్యాంగుల పింఛన్‌ను రూ.500 నుంచి రూ.6000కు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. కిడ్నీ, లివర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో మంచాన పడిన వారికి రూ.15,000 పింఛన్ అందజేస్తున్నామని గుర్తు చేశారు. జిల్లాలో దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ మోటార్ వాహనాలను అందించిన ఘనత కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకే దక్కుతుందని మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి అవసరమైన ఉపకరణాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇంకా అర్హులు మిగిలి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. నకిలీ వికలాంగ ధ్రువపత్రాలు సృష్టించి పింఛన్లు పొందడం వల్ల నిజంగా అంగవైకల్యం కలిగిన వారికి అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సదరన్ ద్వారా పంపిణీ చేసిన వికలాంగ ధ్రువపత్రాలను సమీక్షించి, అర్హులైన వారి జాబితాను సచివాలయాల్లో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం దివ్యాంగులకు వినికిడి యంత్రాలు, మూడు చక్రాల వాహనాలను మంత్రి





చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## ఇళ్ల స్థలాల పంపిణీకి లేఅవుట్లు సిద్ధం చేయండి

పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి అనువైన స్థలాన్ని గుర్తించి గృహ నిర్మాణాల లేఅవుట్లను సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శ్రీనివాస్ నగర్ లోని అంచనా వ్యయం రూ.27 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లు, కాలువలకు, ఎన్ హెచ్ 16 నుండి అంజనాపురం మీదుగా సవర గోపాలపురం వరకు రూ. 1.98 లక్షలతో నిర్మించనున్న రహదారులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం టెక్కలి మండలం అంజనాపురంలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి అవసరమైన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క పేదలకు ఇల్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ ఆశయమని అన్నారు . అంజనా పురంలో అందుబాటులో ఉన్న స్థలాన్ని  పేదలకు మూడు సెంట్లు చొప్పున ఇళ్లస్థలాలు పంపిణీకి అనుగుణంగా లేఅవుట్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా టెక్కలి చేరి వీధి సమీపంలో నాలుగు ఎకరాలు సేకరించి లేఅవుట్లు నిర్మాణం ద్వారా అర్హులైన పేదలకు మాత్రమే ఇండ్ల స్థలాలు పంపిణీకి చర్యలు చేపట్టాలని ఆర్డిఓ ఎం కృష్ణమూర్తినీ ఆదేశించారు.

గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో ఐదేళ్లపాటు కనీసం మౌలిక వసతులు కల్పించలేదని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం టెక్కలి మండలం ఆంజనేయ పురంలో గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం  ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమం వివరించారు. గతంలో తాను  మంత్రి గా ఉన్నప్పుడు రహదారులు మంజూరు చేశానని, ప్రభుత్వం మారడంతో ఐదేళ్లపాటు వాటిని పూర్తి చేయకుండా వదిలేసారని ఆరోపించారు.రైతుల ప్రయోజనం కోసం లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేసిన వాటిని కూడా ఐదేళ్లపాటు పట్టించుకోలేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

గ్రామాల్లో పర్యటించి సమస్యలు గుర్తించివాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. వారికున్నటువంటి ఒక ఛానల్, పత్రికలో అసత్యలు రాస్తున్నారని మండిపడ్డారు. ఈ నెలలోనే వితంతు పింఛన్లు అందిస్తామని, వెల్లడించారు. కార్యక్రమంలో తెదేపా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ, ఇంచార్జ్ జిల్లా దివ్యాంగుల సంక్షేమ సహాయ సంచాలకులు ఎల్.వి. ఎన్.శ్రీధర్ రాజా, ఆర్డీవో ఎం.కృష్ణ మూర్తి, డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఎస్.రామ కృష్ణ, ఎంపిడిఓ ఫణీంద్ర కుమార్,   పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తలసీమియాపై నడక.. సమాజానికి సందేశం

## “మీ మద్దతే మా బలం” అని ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలను ప్రశంసించిన సీఎం చంద్రబాబు

**- తలసీమియా బాధితులకు ఎన్టీఆర్ ట్రస్ట్ తోడుగా**
**- తలసీమియాపై అవగాహనకు విశాఖ రన్ స్ఫూర్తి**
**- ప్రజల మద్దతుతో సేవా మార్గంలో ఎన్టీఆర్ ట్రస్ట్**

అమరావతి, జూలై 20(ఎల్లో సింగం):
తలసీమియా బాధితుల కోసం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చేపట్టిన సేవా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందనను అందుకుంటున్నాయి. బాధితులకు ఆర్థికంగా, మానసికంగా అండగా నిలవాలన్న ధ్యేయంతో విజయవాడ మున్సిపల్ స్టేడియంలో ఇటీవల ‘యుఫోరియా మ్యూజికల్ నైట్’ను నిర్వహించారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్ ఎస్ తమన్ నేతృత్వంలో జరిగిన ఈ మ్యూజికల్ ఈవెంట్ ద్వారా వేలాదిమంది నుంచి సహాయం లభించింది.

తదుపరి దశలో, తలసీమియా పై అవగాహన పెంచేందుకు, బాధితులకు సంఘీభావం తెలియజేయాలనే ఉద్దేశంతో జూలై 19న విశాఖపట్నం బీచ్ రోడ్డులో “తలసీమియా రన్”ను ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రన్‌లో వెయిట్‌లిఫ్టర్, ఒలింపియన్ కరణం మల్లేశ్వరి కూడా పాల్గొన్నారు. లక్షలాది ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై తమ మద్దతును తెలియజేయడం, సేవా భావాన్ని నిండి నిలిపింది.

ఈ సందర్భంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు “మీ మద్దతే మా బలం” అంటూ స్పందించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలకు వస్తున్న ప్రజా మద్దతుకు ధన్యవాదాలు తెలియజేశారు. మంచి పనులు చేపడితే ప్రజల నుంచి ఎంత ఆదరణ లభిస్తుందో ఈ స్పందనే సాక్ష్యం అని పేర్కొన్నారు. తలసీమియా బాధితులకు అండగా నిలవాలన్న లక్ష్యంతో ట్రస్ట్ సేవలను మరింత విస్తృతం చేయనున్నట్లు తెలియజేశారు.

ఈ కార్యక్రమాల ద్వారా తలసీమియా అనే వ్యాధిపై ప్రజల్లో చైతన్యం పెరుగుతోంది. బాధిత కుటుంబాలకు మద్దతుగా నిలిచే ఈ తరహా కార్యక్రమాలద్వారా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ తన సేవా లక్ష్యాన్ని బలోపేతం చేస్తోంది.







# ప్రజా సమస్యల పరిష్కారమే ఎమ్మెల్యేగా నా కర్తవ్యం

- ఎస్సి,ఎస్టిలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించండి
- పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించడమే టిడిపి విధానం
- కార్యకర్తల ఆదరాభిమానాలే నా బలం
- కొత్త, పాత నాయకుల సమన్వయంతో పార్టీని బలోపేతం చేసుకుందాం
- 1 లక్ష ఇళ్లకు తిరిగి ఏడాది పాలనలో ప్రభుత్వ పురోగతి వివరించిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**కోవూరుఎల్లో సింగం**

నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకం కావడానికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ గార్లు "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమాన్ని రూపకల్పన చేశారన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఇందుకూరు పేట మండలంలోని గంగపట్నం, రాముడు పాళెం గ్రామాలను పర్యటించారు. ఇంటిటికెళ్ళారు. ప్రజల యోగ క్షేమాలు విచారిస్తూ ప్రభుత్వ పథకాల అమలు తీరు గురించి ప్రజాభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలు ఓపికగా విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ రాముడు పాళెం గ్రామ ఎస్టీ కాలనీలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానిక సర్పంచ్ మరియు అధికారులను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని నిరక్షరాస్యులైన ఎస్సి, ఎస్టీలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని కోరారు. గతంలో స్థానిక నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి గారి చొరవతో గిరిజనులకు 450 ఆధార్ కార్డులు ఇప్పించిన విషయాన్ని ప్రస్తావిస్తూ స్థానిక నాయకులు, అధికారులు ఆధార్, రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి వారికి ఆధార్ ఇప్పించి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమం ద్వారా లక్ష ఇళ్లకు వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించిన కోవూరు నియోజకవర్గ పార్టీ శ్రేణులకు ఆమె ధన్యవాదాలు తెలియ చేశారు. పార్టీ మరియు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలలోనికి తీసుకెళ్లడంలో వివిధ హోదాలలో వున్న పార్టీ శ్రేణులది కీలక పాత్ర అని తనకు అండగా నిలుస్తున్న టిడిపి నాయకులు మరియు కార్యకర్తలను ఆమె అభినందించారు. కొత్త పాత నాయకులు పరస్పర సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పేదలకు పక్కా గృహాలు నిర్మించడంలో పరస్పర సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పేదలకు పక్కా గృహాలు నిర్మించడంలోప్రభుత్వం విధి విధానాలు రూపొందిస్తుందని పాత ఇళ్ల మరమ్మత్తులతో పాటు త్వరలోనే కొత్త ఇళ్ళు నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రకటించిన సూపర్ సిక్స్ లో ఇప్పటికే 80 శాతం అమలు చేశామన్నారు. గతంలో గంగపుత్రులకు వేట నిషేధ సమయంలో 10 వేలు యిస్తుంటే కూటమి ప్రభుత్వంలో మత్స్యకారులకు 20 వేలు యిచ్చి ఆదుకున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిన పెన్షన్ పెంపు, దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలెండర్లు, తల్లి వందనం పథకం పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ, ఆగష్టు 15 న అమలు చేయనున్న మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాలు అమలు చేసి మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరు పేట టిడిపి మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ యాదవ్, కోడూరు కమలాకర్ రెడ్డి, బండ్ల మల్లికార్జున, ఉదయ్ మరియు స్థానిక గ్రామ నాయకులు పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**చందర్లపాడు ఎల్లో సింగం**



మండలం కోనాయపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గ్రామ సర్పంచ్ మరియు కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో సాధించిన విజయాలు మరియు సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ అనేక విజయాలను సాధించిందని తెలిపారు.రాష్ట్ర ప్రజలకు స్థిరమైన పాలన అందిస్తోందని ఆమె పేర్కొన్నారు.ఆర్థిక స్థిరత్వం అభివృద్ధి: గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక లోటును అధిగమించి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసింది. అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ, రాష్ట్రంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు అనేక ప్రాజెక్టులు చేపట్టబడ్డాయి. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ద్వారా పేద మరియు అట్టడుగు వర్గాల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచింది. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు మరియు ఇతర అర్హుల కోసం పింఛన్లు సకాలంలో అందించబడుతున్నాయి. ఈ పథకాలు రాష్ట్రంలోని అనేక కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయి. కొనయాపాలెం గ్రామంలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం వంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను అందుబాటులోకి తెచ్చాయి. ఈ శిబిరంలో ఉచిత ఆరోగ్య పరీక్షలు, ఔషధాలు, మరియు సలహాలు అందించబడ్డాయి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచేందుకు మరియు మౌలిక వసతులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టింది. రోడ్లు, నీటి సరఫరా, మరియు విద్యుత్ వంటి మౌలిక సౌకర్యాలను మెరుగుపరచడంలో ప్రభుత్వం కృషి చేస్తోంది. కోనాయపాలెం గ్రామస్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు మరియు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను స్వాగతించారు. సౌమ్య నాయకత్వంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమం, ప్రజలకు ప్రభుత్వ విజయాలను తెలియజే యడంతో పాటు, వారి సమస్యలను నేరుగా వినే అవకాశాన్ని కల్పించింది.'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ద్వారా, కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన విజయాలను సౌమ్య ప్రజలకు వివరించారు. ఆర్థిక స్థిరత్వం, సంక్షేమ పథకాలు, ఆరోగ్య సేవలు, మరియు గ్రామీణాభివృద్ధి వంటి కీలక అంశాలపై దృష్టి సారించిన ప్రభుత్వం, రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో నిరంతరం కృషి చేస్తామని శ్రీమతి తంగిరాల సౌమ్య గారు ఈ సందర్భంగా తెలియజేశారు.

## సత్యసాయి సేవా సమితి ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**చందర్లపాడు మండలం : 20 జూలై .**

చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామంలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గ్రామ సర్పంచ్ మరియు కూటమి నేతలతో కలిసి శుభారంభం చేశారు. ఈ వైద్య శిబిరం గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడం, ఆరోగ్య సమస్యలను ముందుగా గుర్తించి చికిత్స అందించడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడటంలో శ్రీ సత్యసాయి సేవా సమితి చేస్తున్న కృషిని కొనియాడారు. "ఆరోగ్యమే మహాభాగ్యం. ఈ వైద్య శిబిరం ద్వారా అనేకమంది ప్రజలు ఉచితంగా వైద్య పరీక్షలు, సలహాలు మరియు చికిత్స పొందే అవకాశం కలుగుతుంది. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఆరోగ్య స్పృహను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి," అని ఆమె అన్నారు.వైద్య శిబిరంలో వివిధ వైద్య నిపుణులు పాల్గొని, సాధారణ ఆరోగ్య పరీక్షల నుండి ప్రత్యేక చికిత్సల వరకు అనేక సేవలను అందించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సేవలను సద్వినియోగం చేసుకున్నారు. శిబిరంలో ఉచిత ఔషధాలు, రక్త పరీక్షలు, షుగర్, రక్తపోటు పరీక్షలు ఇతర ముఖ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి.గ్రామ సర్పంచ్ మరియు కూటమి నేతలు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, శ్రీ సత్యసాయి సేవా సమితి సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ శిబిరం గ్రామస్థుల ఆరోగ్య అవసరాలను తీర్చడంలో మరియు సామాజిక సేవలో ఒక మైలురాయిగా నిలిచింది. తంగిరాల సౌమ్య నాయకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరం గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత అందుబాటులోకి తీసుకొచ్చే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. తంగిరాల సౌమ్య గారు భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను ప్రోత్సహించి,ప్రజల ఆరోగ్యం మరియు సంక్షేమం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పార్టీలో కష్టపడ్డ ఏ ఒక్క కార్యకర్తకి అన్యాయం జరగనివ్వము


**- ఎమ్మెల్యే పరిటాల సునీత ఉండగా మీకు ఏ నష్టం జరగదు**

**- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కార్యకర్తలకు హామీ**

**- రాప్తాడు టిడిపి కార్యాలయంలో పార్టీ నాయకులతో కీలక సమావేశం**

**- హాజరైన ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, ఎంపీ పార్థసారథి**






తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరగనివ్వమని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. రాప్తాడు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపీ పార్థసారథి, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, రాప్తాడు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించిన కీలక నాయకులు, కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జులు పాల్గొన్నారు. గత వైసీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలు నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసులు మాఫీ చేయడం గురించి, 2014-19 మధ్య టిడిపి హయాంలో చేసిన పెండింగ్ పనుల బిల్స్ మంజూరు గురించి, నియోజకవర్గంలో అర్హులకు ఇంటిపట్టాలు, ఇండ్లు మంజూరు గురించి ఇందిరమ్మ, జగనన్న కాలనీల ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవినీతి అవకతవకల గురించి చర్చించారు. రేషన్ కార్డుల విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులు, భూముల రీ సర్వే వలన వస్తున్న సమస్యలు, నడిమి వంక రక్షణ గోడ నిర్మాణం, హంద్రీ నీవా ప్రాజెక్ట్ పనులు ప్రారంభం, భూములిచ్చిన రైతులకు పరిహారం, నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ భూములలో సోలార్, ఇతర పరిశ్రమలు ఏర్పాటు గురించి, చెన్నేకొత్తపల్లి, పులేటిపల్లి, నాగసముద్రం గ్రామాల మధ్యలో 4 వేల ఎకరాల బీడు భూములలో హార్టికల్చర్ హబ్ లేక సోలార్ హబ్ ఏర్పాటు గురించి నాయకులు మాట్లాడారు. వీటితోపాటు నియోజకవర్గంలో ఉన్న సమస్యల గురించి అలాగే కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ సుపరిపాలన కార్యక్రమానికి సంబంధించి ప్రతి ఒక్క నాయకుడు ప్రత్యేక చొరవ తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో బలమైన తెలుగుదేశం పార్టీ క్యాడర్ ఉందని... పార్టీ అధిష్టానం సూచనల మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి పథకాలు రానివ్వకుండా వైసిపి నాయకులు కుట్రలు చేశారన్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు తొలగించారన్నారు. వీటన్నింటిపై ఇప్పటికే సంబంధిత శాఖ మంత్రులు దృష్టికి తీసుకెళ్లామన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర కూడా దీనిపై పరిశీలించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పార్టీకి సానుభూతిపరులుగా ఉన్నవారికి లేదా కార్యకర్తలకు ఎక్కడ ఇబ్బంది రానివ్వమని ఆమె స్పష్టం చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలు నాయకులే ప్రధాన బలమని.. వారి ఇబ్బందులను రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తించారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో కార్యకర్తలు నాయకులు చెప్పిన అంశాల గురించి కచ్చితంగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని.. ఎవరికి ఏ అన్యాయం జరగదని ఆయన భరోసా ఇచ్చారు. పార్టీలో ఉన్న ప్రతి నాయకుడు సుపరిపాలన కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని 100% పూర్తి చేయాలని ఆయన సూచించారు...

## ఉయ్యూరు లో " ఏక్ పేడ్ మాకే నామ్ " కార్యక్రమం

**ఉయ్యూరు ::20-7-2025 ఎల్లో సింగం న్యూస్**

కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మేరా యువభారత్ మై భారత్ ఆధ్వర్యంలో భాగంగా " ఏక్ పెడ్ మాకే నామ్ " కార్యక్రమం జరిగింది గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు " తల్లికి వందనం" పేరుతో ఆంధ్ర ప్రదేశ్ లో అనేక చోట్ల ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా మేరా యువ భారత్ మై భారత్ కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో ఈరోజు ఉయ్యూరు నియోజవర్గంలోని ఉయ్యూరు టౌన్ లో జడ్పీ హైస్కూల్ నందు " ఏక్ పెడ్ మాకే నామ్ " తల్లికి తల్లిపేరుతో ఒక మొక్క నాటండి అనే కార్యక్రమం చేయడం జరిగింది . ముందుగా ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నాలెడ్జ్ కాంపిటీషన్స్ పెట్టడం జరిగింది , అనంతరం స్కూల్ ఆవరణలో స్కూల్ హెడ్ మాస్టర్ టీ.వీ. నాగేశ్వరరావు, కనకదుర్గ, మరియు జి. సుభాషిని మొదలగువారితో కలిసి మొక్కలు నాటడం జరిగింది.అనంతరం ఏక్ పెడ్ మాకే నామ్ ప్రతిజ్ఞను




విద్యార్థులతో చదివించడం జరిగింది.

## గిలకలదిండి మెరైన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో లో ఉచిత వైద్యం శిబిరం



**మచిలీపట్నం ఎల్లో సింగం20/జులై**

కోస్టల్ సెక్యూరిటీ ఇంచార్జి డి ఐ జి విశాఖపట్నం గోపినాధ్ జట్టి ఐ పి ఎస్వారి ఆదేశాల మేరకు, అడషనల్ ఎస్ పి కోస్టల్ సెక్యూరిటీ %+%.భీమా రామ మధుసుధన రావు పర్యవేక్షణలో గిలకలదిండి తుఫాన్ షెల్టర్ ప్రాంగణం నందు గిలకలదిండి మెరైన్ పోలీసు వారి ఆధ్వర్యంలో విజయవాడ సెంటినీ హాస్పిటల్ వారిచే గ్రామమునందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ యొక్క ఉచిత వైద్య శిబిరమునకు గిలకలదిండి, గారలదిబ్బ, బందరు కోట గ్రామాలకు చెందిన సుమారు 140 మందికి ఉచితంగా బీపీ మరియు షుగర్ పరీక్షలు, గుండెకు సంబంధించి ఈసీజీ మరియు 2%౨% ఎకో పరీక్షలు ఉచితం గా నిర్వహించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమానికి గిలకలదిండి ఇంచార్జి వాటపల్లి రమేష్ , సెంటినీ హాస్పిటల్ వారి వైద్య బృందం మరియు గిలకలదిండి ఇన్స్పెక్టర్ కే.వంశీకృష్ణ, ఎస్ఐలు వి.జె.చంద్ర బోస్, పరింకాయల.మురళి కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి పిలుపు

**తిరుపతి జూలై 20/ఎల్లో సింగం**

ఆదానీ కంపెనీ ప్రయోజనాల కోసమే స్మార్ట మీటర్లను బిగిస్తున్నారని,ప్రజలపై భారాలు మోపే స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని నేడు వేమన విజ్ఞాన కేంద్రంలో జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి,సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మూలం రమేష్ పిలుపు నిచ్చారు.గత ఎన్నికల సమయంలో లోకేష్ స్మార్ట్ మీటర్లును పగలగొట్టండని పిలుపు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.ఇప్పుడు స్మార్ట్ మీటర్లు పై అధికారం లోకి వచ్చిన తర్వాత నోరుమెదపకపోవడం అన్యాయమన్నారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా,విద్యుత్ ఛార్జీల భారాలకు వ్యతిరేకంగా ఈనెల 16 తేదీ నుండి ఆగస్టు 4 తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపు ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఇప్పటికే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వ్యతికిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మెకు సీ పీ ఏం మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సమ్మె డిమాండ్ల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. టిటిడిని నిత్యం వివాదాలకు కేంద్రంగా మారుస్తున్నారని, కేంద్రంలోని బిజెపి నాయకులు, మంత్రులు,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సైతం ఇందుకు మినహాయింపు లేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తిరుపతిని కేంద్రం చేసుకుని మత ఉద్రిక్తతలు పెంచటమే బిజెపి లక్ష్యం అని, ఈ చర్యల పట్ల ప్రజలు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని




కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ పేద ప్రజలకు విద్యను దూరం చేయడానికే స్కూళ్ల విలీనం వంటి చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు.జిల్లా అభివృద్ధికి టిటిడి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.రేషన్ షాపుల్లో ప్రతినెల 1 తేదీ నుండి 15 తేదివరకు సరుకులు పంపిణీ చేస్తామని చెప్పిన ఎక్కడ అమలు కాలేదన్నారు.జిల్లాలో గుర్తించిన సమస్యలపై నిరంతరం ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి, టి.సుబ్రహ్మణ్యం,అంగేరి పుల్లయ్య,జిల్లా కమిటీ సభ్యులు పి.సాయి లక్ష్మి, ఆర్ లక్ష్మి,ఎస్.జయచంద్ర, కే వేణుగోపాల్,శివకుమార్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు వందవాసి నాగరాజు సిపిఎం జిల్లా కార్యదర్శి

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**విజయవాడ,ఎల్లో సింగం20/జులై**

రాష్ట్రంలో పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు వంటి వాటి దగ్గర నిలబడరాదన్నారు.

## గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజుని మర్యాదపూర్వకంగా కలిసిన శాప్ చైర్మన్ రవినాయుడు



**విజయనగరం :జులై 20::ఎల్లో సింగం న్యూస్**

గోవా గవర్నర్ గా నియమితులైన శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు గారిని మరియు విజయనగరం శాసనసభ్యులు అదితి విజయలక్ష్మి గజపతి రాజు విజయనగరంలోని వారి బంగ్లాలో శాప్ ఛైర్మన్ రవినాయుడు ఈరోజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తెలుగుయువత సోదరులతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నాం.

## రోడ్లు సౌకర్యం కల్పించాలని జనసేన సమన్వకర్త కు వినతి



**సీతంపేట/కురుపాం, జూలై 20(ఎల్లో సింగం)**

కురుపాంమండలంతియ్యాలవలస అడ్డాయిగూడ ఎగువ పీరు%శీ%గూడ గిరిజన గ్రామాలకు గత 40 ఎళ్లు నుండి మా గ్రామాలకు రోడ్లు లేక రాకపోకలు సాగించడానికి రోగులకు గర్భిణీలకు ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు నానాఅవస్థలు ఎదుర్కొంటున్నామని కురుపాం జనసేన సమన్వకర్త కద్రక మల్లేశ్వరరావుకు తమ స్వగ్రామం గుణదలో ఆదివారం అడ్డాయిగూడ తదితర గ్రామాల ప్రజలు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి మా గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని విన్నవించుకున్నారు. ఈమేరకు సానుకూలంగా స్పందించి ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి కి అదేవిధంగా గిరిజనులకి డోలిమాతల నుండి విముక్తి కలిగించాలని అడవి తల్లి బాట కార్యక్రమాన్ని ముమ్మరంగా తీసుకు వెళు_న్నటువంటి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్లి మీ సమస్య పరిష్కారానికికృషిచేస్తామనితెలియజేశారు. ఈకార్యక్రమంలోతియ్యాలి వలస తదితర గ్రామాల ప్రజలు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ ఎస్సీ,ఎస్టీ యువతకు అంబేద్కర్ స్టడీ సర్కిల్స్ ద్వారా పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**అమరావతి, జూలై 20 :**

డా.బి.ఆర్.అంబేద్కర్ స్టడీ సర్కిల్ కేంద్రాల ద్వారా పోటీ పరీక్షల కోసం నిరుద్యోగ ఎస్సీ,ఎస్టీ యువతకు ఉచిత శిక్షణ కార్యక్రమం త్వరలో ప్రారంభిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆది వారం నాడు విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి ఆ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం,తిరుపతి కేంద్రాలుగా బ్యాంక్ పి ఓ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఎస్ ఎస్ సీ రైల్వే రిక్రూట్మెంట్ ఆర్ ఆర్ బీ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణ కోసం అభ్యర్థుల నుంచి త్వరలో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ ఎస్సి,ఎస్టీ యువత వినియోగించుకోవాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సూచించారు.

# ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

**- గ్రామాల్లో పచ్చదనం, పారిశుద్యాన్ని పెంపొందించాలి**

**- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**





**ప్రకాశం / తూర్పు నాయుడుపాలెం,జూలై 20 :**

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. ఆదివారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడు పాలెంలోని క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ ఎంపీడీఓలు, ఎమ్మార్వోలతో మంత్రి స్వామి విడివిడిగా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రెవిన్యూ సమస్యలు,గ్రామాల్లో పారిశుద్ధ్యం,వీధి లైట్లు వంటి ప్రజా సమస్యలపై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ....ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా వెంటనే సమస్యలు పరిష్కరించాలి.రైతుల భూ సమస్యలు, ఆన్లైన్ సమస్యలు సత్వరమే పరిష్కరించాలి. గ్రామాల్లో పచ్చదనం, పారిశుద్యాన్ని పెంపొందించాలి. డ్రెయిన్లు,సైడ్ కాలువల్లో ఎప్పటికప్పుడు పూడిక తీయాలి. గ్రామాల్లోని అన్ని వీధుల్లో లైట్లు ఏర్పాటు చెయాలి. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారమే మొదటి ప్రాధాన్యతగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ వికేంద్రీకరణ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**గుంటూరు, :జూలై 20(ఎల్లో సింగం)**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను సోమవారం (21-07-2025) మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా సమస్యల పరిష్కార వేదికను మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# జగన్ పాలనలో ఓ వైపు పెట్రోల్, డీజిల్ ధరలు మరో వైపు అధిక పన్నులతో రాష్ట్రంలో రవాణా రంగం కుదేలు

**-కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు**

**-ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గ్రీన్ టాక్స్ తగ్గించాం**

**-మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**





**ప్రకాశం / తూర్పు నాయుడుపాలెం,జూలై 20 :**

కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నాం, ఇచ్చిన మాట ప్రకారం గ్రీన్ టాక్స్ తగ్గించామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రవాణా వాహనాలపై గ్రీన్ టాక్స్ (హరిత పన్ను) తగ్గించినందుకు గానూ ఆదివారం నాడు తూర్పునాయుడుపాలెం లోని క్యాంప్ కార్యాలయంలో సింగరాయకొండ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి స్వామిని కలిసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిని గజమాలతో సత్కరించారు. మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.....వైసీపీ హయాంలో వాహనదారులపై రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు పెంచి మోయలేని భారం మోపింది. గత 5 ఏళ్ళు ఓ వైపు పెట్రోల్, డీజిల్ ధరలు మరోవైపు పన్నులతో రాష్ట్రంలో రవాణా రంగం కుదేలైంది. నాడు ప్రతిపక్షంలో ఉన్నపుడు రవాణా వాహనదారుల సమస్యలు చూసిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే గ్రీన్ టాక్స్ తగ్గిస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఆ హామీ నెరవేర్చారు. ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంత్రిని కలసి కృతజ్ఞతలు తెలిపినవారిలో ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సింగరాయకొండ లారీ అసోసియేషన్ అధ్యక్షులు చిగురుపాటి శేషగిరి, కార్యదర్శి పటేల్, సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# అమ్మ ఆసరాతో బంగారు భవితకు బాసట

**-అమ్మ అసోసియేషన్ సహకారాన్నిసద్వినియోగం చేసుకోండి**

**-కష్టపడి, ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి**

**-పేదరికం లేని సమాజ నిర్మాణానికే పీ4 విధానం**

**-అమ్మ స్ఫూర్తితో మరెందరో మార్గదర్శులు ముందుకురావాలి**

**-అమ్మ చూపే మార్గంతో బంగారు కుటుంబాలలో వెలుగులు**

**-జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ**




**విజయవాడ,ఎల్లో సింగం ప్రతినిధి జూలై 20**

వ్యాపారం, వాణిజ్యం, కళలు.. వంటి అన్ని రంగాల్లో ప్రత్యేక గుర్తింపు కలిగిన విజయవాడలో పేద కుటుంబాల పిల్లలు బాగా చదువుకొని, ఉన్నతంగా ఎదగడానికి ఆర్థిక సమస్యలు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో అమ్మ అసోసియేషన్ అందిస్తున్న ప్రోత్సాహం వెలకట్టలేనిదని, అమ్మ సహకారం చిన్నారుల బంగారు భవితకు బాసటగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్(అమ్మ) ఆధ్వర్యంలో ఆదివారం మొగల్రా జపురం అమ్మ కళ్యాణ మండపంలో పేద కుటుంబాల విద్యార్థులకు ఉపకారవేతనాల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ అసోసియేషన్.. ఆటోమొబైల్ రంగంలో పనిచేసే కుటుంబాలను అమ్మలా ఆదరిస్తోందని, మూడు దశాబ్దాలుగా క్రమంతప్పకుండా చిన్నారులకు ఉపకారవేతనాలు అందించడం ఎందరికో స్ఫూర్తినిస్తోందన్నారు. ఈ ఏడాది 408 మందికి రూ. 16.50 లక్షలు ఉపకారవేతనాలతో పాటు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. పేదరికంలేని సమాజ నిర్మాణంకోసం గౌర వ ముఖ్యమంత్రి పీ4 విధానాన్ని తీసుకొ చ్చారని దాదాపు 300 బంగారు కుటుంబాలకు మార్గ దర్శులుగా వ్యవహ రించి, ఆ కుటుంబా లను అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు అమ్మ అసోసియేషన్ ముందుకు రావడం అభినందనీయమని.. ఈ స్ఫూర్తితో మరింత మంది వ్యక్తులు, ఎన్నారైలు, పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు మార్గదర్శులుగా ముందుకురావాలని కోరుతున్నట్లు తెలిపారు. జిల్లాలో 86 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయని.. ఈ కుటుంబాలే భవిష్యత్తులో ఏదో ఒక రోజు మార్గదర్శులు స్థాయికి ఎదిగేలా చేయూతని వ్వాలన్నారు. తమ కుటుంబం వెనుక ఓ పెద్ద మనిషి ఉన్నారనే ధైర్యమే పేద కుటుంబాలకు పెద్ద భరోసా అని.. ఆ ధైర్యమే వారిని ముందుకు నడుపుతుందన్నారు. అవసరమైన వైద్య సేవలు అందించడం, మొగల్రాజపురంలోని బోయపాటి శివరామకృష్ణయ్య మునిసిపల్ పాఠశాలను దత్తత తీసుకుని సకల సౌకర్యాలు కల్పించడం, నాణ్యమైన విద్య అందేలా ప్రోత్సహించడం, విపత్తుల సమయంలో సహాయకార్యక్రమాలు చేపట్టం ఇలా అమ్మ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.మాదక ద్రవ్యాలు, ప్లాస్టిక్ వినియోగంపైనా అవగాహన కల్పించండిమాదక ద్రవ్యాలు మనిషి జీవితాలను, కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తాయని, అదేవిధంగా విచ్చలవిడిగా ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల పర్యావరణంతో పాటు మనిషి ఆరోగ్యానికీ పెను ప్రమాదం ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. ఈ నేపథ్యంలో అమ్మా అసోసియేషన్ ద్వారా మాదకద్రవ్యాల దుష్పరి ణామాలు, ప్లాస్టిక్ వస్తువుల వినియోగంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ఏ 2047 సాకారంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గారపాటి సతీష్‌బాబు మాట్లాడుతూ అమ్మ అసోసియేషన్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆటోనగర్, గవర్నర్‌పేటలో ఆటోమొబైల్ దుకాణాల్లో పనిచేసే సిబ్బంది, కుటుంబాల విద్యార్థులకు ఇప్పటివరకు రూ. కోటికిపైగా ఆర్థిక సహాయంతో పాటు నోట్ పుస్తకాలను అందించడం జరిగిందన్నారు. కానూరులో రూ. 60 లక్షలతో వృద్ధాశ్రమాన్ని నిర్మించి అనేకమంది వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్నామన్నారు. కోవిడ్ సమయంలో, బుడమేరు వరదల సమయంలోనూ ఇలా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు భాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఓ సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన డా. జి.లక్ష్మీశ ఈరోజు ఓ ఐఏఎస్ అధికారిగా ప్రజలకు సేవల చేసే స్థాయికి ఎదగడం మనందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోనుగుంట వెంకట సుబ్బారావు, దోనేపూడి దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి కె.దుర్గామల్లికార్జునరావు, కార్యవర్గ సభ్యులతో పాటు అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మిరియాల వెంకటేశ్వరరావు, జిల్లా రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్ డా. వెలగాజోషి, విద్యార్థినీవిద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గంలో పర్యటించనున్న వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు



**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 20**

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం మంగళ పాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కింజరాపు అచ్చం నాయుడు, పాల్గొంటారని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు ఈ సందర్భంగా ఎల్ కోట టిడిపి క్యాంప్ కార్యాలయంలో ఆమె ఐదు మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలతో మాట్లాడుతూ మన నియోజకవర్గంలో పర్యటించనున్న వ్యవసాయ శాఖ మంత్రి కి ఘన స్వాగతం పలకాలని అలానే నియోజకవర్గంలో మొదటిసారి రాష్ట్ర మంత్రి సుపరిపాలల్లో తొలి అడుగు పాల్గొనేందుకు వస్తున్నారని దీనికి ఐదు మండలాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎల్ కోట టిడిపి క్యాంప్ కార్యాలయంలో ఆమె ఐదు మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలతో మాట్లాడుతూ మన నియోజకవర్గంలో పర్యటించనున్న వ్యవసాయ శాఖ మంత్రి కి ఘన స్వాగతం పలకాలని అలానే నియోజకవర్గంలో మొదటిసారి రాష్ట్ర మంత్రి సుపరిపాలల్లో తొలి అడుగు పాల్గొనేందుకు వస్తున్నారని దీనికి ఐదు మండలాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

## వైభవంగా శ్రీ బాలసుబ్రమణ్యేశ్వర స్వామి ఆడికృతికా మహోత్సవం



**విజయవాడ, ఎల్లో సింగం ప్రతినిధి జూలై 20**

పశ్చిమ నియోజకవర్గంలో శ్రీ బాలసుబ్రమణ్యేశ్వర స్వామి ఆడికృతిక వేడుకలు ఘనంగా జరిగాయి. వన్ టౌన్ గాంధీ హిల్ ప్రాంతంలోని శ్రీ బాలసుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆడి కృత్తికా నక్షత్ర కావడి ఉత్సవం ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి భక్తులు, స్థానిక ప్రజలు భారీగా తరలివచ్చారు. గాంధీ హిల్ కావడి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, వన్ టౌన్ సిఐ గురుప్రకాష్ పాల్గొని సుబ్రహ్మణ్యేశ్వరుడి ఆశీస్సులు అందుకున్నారు. పలువురు భక్తులు రథయాత్రలో విరివిగా పాల్గొని స్వామి వారి రథాన్ని వీపుపై గుచ్చుకున్న కొక్కేలతో లాగి తమ భక్తిని చాటుకున్నారు. కొత్తపేట సుబ్రహ్మణ్యేరస్వామి ఆలయానికి చేరుకుని వీపుకు గుచ్చిన శూలాలను తొలగించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వెస్ట్ కన్వీనర్ పొట్టి శ్రీహరి,విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి కొంపెల్లి శ్రీనివాసరావు, మరియు టీడీపీ సీనియర్ నాయకులు కే జగన్మోహన్,తెలుగు యువత నాయకులు దాడి మురళీకృష్ణ, గడ్డిపాటి కిరణ్, గాంధీ హిల్ కావడి కమిటీ సభ్యులు శ్యామ్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు..

## పాలకొండలో సుపరిపాలనలో తొలి అడుగు



**సీతంపేట జూలై 20(ఎల్లో సింగం)**

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం టీడీపీ ఇంచార్జ్ పడాల భూదేవి అధ్యర్యంలో పాలకొండ లో ఆదివారం 17 18 19 వార్డుల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను, చేస్తున్నఅభివృద్ధిని వివరించారు.ప్రభుత్వం ఏర్పడిన తొలిఏడాదిలోనేఎన్నోకార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా సూపర్ సిక్స్ పథకాల్లో ఇప్పటికే తల్లికివందనం, దీపం పథకం, అన్నక్యాంటీన్లు, మెగా డిఎస్సీ ద్వారా 16437 ఉపాధ్యాయ ఉద్యోగాలకురూపకల్పనా చేసిందన్నారు. వర్గీకరణ, బీసీ సంక్షేమం,గుంటలులేని రోడ్లు, సబ్సిడీ విద్యుత్, సురక్షితఆంధ్రప్రదేశ్, మహిళ సంక్షేమం, పోలవరం నిర్మాణం,రాజధాని ఏర్పాటు వంటి ఎన్నో విజయాలు సాదించమన్నారు. ఈకార్యక్రమంలో శ్రీకాకుళం డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ ఎఎంసి డైరెక్టర్లు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# త్వరలోనే శక్తిస్వరూపిణి కోట సత్తెమ్మ ఆలయ దీర్ఘకాలిక అభివృద్ధికి శ్రీకారం

## - రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**నిడదవోలు, ఎల్లో సింగం ప్రతినిధి జూలై 20:-**

ప్రతిష్టాత్మక అఖండ గోదావరి ప్రాజెక్టు అంతర్భాగంగా ప్రఖ్యాత కోటసత్తెమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఆషాడ మాసం చివరి ఆదివారం సందర్భంగా నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు రూరల్ మండలంలోని తిమ్మరాజుపాలెంలో కొలువై ఉన్న ప్రసిద్ధ అధ్యాత్మిక పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ కోట సత్తెమ్మ ఆలయంలో శాకాంబరిగా దర్శనమిచ్చిన అమ్మవారిని మంత్రి కందుల దుర్గేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, వేద పండితులు మంత్రి దుర్గేష్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆషాడ మాస ఉత్సవాల సందర్భంగా శక్తిస్వరూపిణి అయిన అమ్మవారికి మంత్రి దుర్గేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి దుర్గేష్ కు ఆలయ అధికారులు, పూజారులు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఉత్సవాల సందర్భంగా కూరగాయలతో శోభాయమానంగా తీర్చిదిద్దిన ఆలయ ప్రాంగణం, ముఖ మండపం, గర్భగుడిని, ఆలయ పరిసర ప్రాంతాలను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఆలయాలు, పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగా కోట సత్తెమ్మ ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ శంకు చక్ర గధ అభయ హస్త యజ్ఞోప వేదధారిణిగా ఏకశిల స్వయంభు విగ్రహంతో త్రిశక్తి స్వరూపిణిగా కొలువైన కోటసత్తెమ్మ తల్లిని దర్శనం చేసుకోవడం మనసుకు తృప్తినిచ్చిందన్నారు. కొలిచిన వారికి కొంగుబంగారమై నిలిచే కోట సత్తెమ్మ అమ్మవారు నేడు శాకాంబరీ దేవి అలంకరణలో భక్తులందరికీ ఆశీర్వాదం అందిస్తుండటం శుభ సందర్భంగా కొంగుబంగారమై నిలిచే కోట సత్తెమ్మ అమ్మవారు నేడు శాకాంబరీ దేవి అలంకరణలో భక్తులందరికీ ఆశీర్వాదం అందిస్తుండటం శుభ సందర్భంగా అభివర్ణించారు. ఆషాడ మాసంలో శాకాంబరి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నిడదవోలు ప్రాంత ప్రజలని, రాష్ట్ర ప్రజలకు సుభిక్షంగా ఉంచాలని, వేలాదిగా తరలివచ్చే భక్తులకు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నానన్నారు. ఆలయ పరిసరాలను పరిశీలించిన అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశిష్టమైన చారిత్రక నేపథ్యం కలిగి, అద్భుతమైన ప్రాకారాలతో, ఆకట్టుకునే ముఖ ద్వారంతో, ఎత్తైన రాజగోపురంతో అలరారుతున్న కోట సత్తెమ్మ ఆలయం తూర్పుగోదావరి జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమన్నారు. భక్తుల సంఖ్య రోజురోజుకు క్రమక్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో



ఆలయాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని కూటమి ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ నేపథ్యంలో అఖండ గోదావరి ప్రాజెక్టులో అంతర్భాగంగా కోటసత్తెమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా అధ్యాత్మికతను మెరుగుపరిచేందుకు ఆలయ ఆవరణం అభివృద్ధి, ఆలయ గోపురం ఆధునికీకరణ చేయడంతో పాటు భక్తుల సౌకర్యార్థం అదనపు యాత్రికుల వసతి గృహాలు తదితర అవసరమైన మౌలిక వసతులు కల్పించనున్నామన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టులో సంబంధిత అంశాలు పొందుపరిచామని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. బయట నీటి సామర్థ్యం పెరిగితే డ్రైనేజీ వాటర్ ఆలయంలోకి వచ్చే అవకాశముందని గుర్తించి దీర్ఘకాలిక పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తూరలను శుభ్రపరిచి నీరు బయటకి వెళ్లేందుకు తాత్కాలిక ప్రాతిపదికన చర్యలు చేపడతామన్నారు. పర్యాటక శాఖ మంత్రిగా తాను కోట సత్తెమ్మ ఆలయ దీర్ఘకాలిక అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ తో భక్తులు ఫోటోలు దిగారు. తమ అభిమాన నేతను కలుసుకున్నామని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# దేవీపట్నం మండలంలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం

**దేవీపట్నం జూలై 20 (ఎల్లో సింగం ప్రతినిధి**

మండల ఉపాధ్యక్షులు కర్రీ మహేష్, ప్రధాన కార్యదర్శి కొమరం దొరబాబు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కుంజం శ్రీనివాస్ దొర...మండల అధ్యక్షుడు చారపు వెంకటరాయుడు ఆధ్వర్యంలో లో మండల జనసైనికులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.మండలంలో గ్రామకమిటి మరియు పంచాయితీ కమీటీలు ఏర్పాటుపై చర్చించుకోవటం అలానే రానున్న రోజుల్లో పంచాయతీ ఎలక్షన్ పై దృష్టిపెట్టాలని గ్రామస్థాయిలో బలంగా ముందుకు సాగాలని ప్రతి సమస్యపైన పరిస్కారానికి కృషి గ్రామస్థాయిలో బలంగా ముందుకు సాగాలని ప్రతి సమస్యపైన పరిస్కారానికి కృషి చెయ్యాలని కలిసి కట్టుగా ముందుకుసాగాలని పార్టీ పరంగా చిన్న చితక ఇబ్బందులు వున్నాయి అవన్నీ కూర్చుని పరిష్కరించుకోవటం.నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వం లో జరుగుతునన్న పాలనపై జనసేనపార్టీ ప్రత్యేకంగా జనసైనికుల ఔదార్యం వేరని జనసైనికులు సమస్యలపైన పలు కార్యక్రమాలపైన చర్చించుకోవటం జరిగింది.దేవీపట్నం మండల సొసైటీ కమిటీ నెంబర్ గా చిన్నరమణయ్యపేటకు చెందిన కొమరం దొరబాబు పేరును ప్రకటించిన గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి గారికి కృతజ్ఞతలు తెలియచేసిన మండలం జనసైనికులు ఇందుకూరుపేట సీనియర్ నాయకులు కలిసి కొమరం దొరబాబు గారికి అభినందనలు తెలియచేయటం జరిగింది..



# జోరు వానలో సూపర్ పాలనలో తొలి అడుగు కార్యక్రమం

## వర్షం వచ్చిన కార్యక్రమాన్ని వాయిదా వేయని  తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,

**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 20:-**

శృంగవరపుకోట నియోజకవర్గం శృంగవరపుకోట మండలం కొట్టాం గ్రామంలో ఆదివారం సుపరిపాలనకు తొలి కడుగు కార్యక్రమం జోరు వానలో సైతం  స్థానిక నాయకులతో ఇంటింటికి తిరిగుతూ ప్రజలతో మమైకమైన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి,అడుగడుగునా మహిళలు అభిమానంతో హారతులు పట్టారు రాష్ట్ర ప్రభుత్వం పనితీరుపై గ్రామ ప్రజలను ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అభిప్రాయం కోరగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా సార్వత్రిక విద్యా దీవెన  ఉచిత గ్యాస్ సిలిండర్ రైతు భరోసా వంటి అమలు చేసినసూపర్ సిక్స్ హామీలలో భాగంగా సార్వత్రిక విద్యా దీవెన  ఉచిత గ్యాస్ సిలిండర్ రైతు భరోసా వంటి అమలు చేసిన  ఘనత ఓటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి కే దక్కుతుందని గ్రామ ప్రజలు అభిప్రాయం తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం రాష్ట్రం అభివృద్ధి తో పాటు రాష్ట్రానికి రావలసిన ఆదాయాన్ని కూడా స్థితికి చేర్చిందని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అటువంటి గాడి తప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎంత మెజార్టీ ఇచ్చి గెలిపించిన కూటమి ప్రభుత్వం అభివృద్ధివైపున నడిపించేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తుందని ఓ పక్క రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకువస్తూ మరోపక్క ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ ఎన్నికల హామీలను నెరవేరుస్తూ వస్తున్నామని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో నియోజకవర్గము నుండి అత్యధిక సర్పంచ్లను గెలిపించి నియోజకవర్గ తరపున బహుమతిగా ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ,వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి,ఎస్.కోట





మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్,మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,రెడ్డి అప్పలసత్యం,యూనిట్ ఇంచార్జ్ గొల్లి రమణమూర్తి, బూత్ ఇంచార్జ్ భాను ప్రకాష్,మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...లి

# స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 20:-**

శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి  మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి  కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ను నర్సీపట్నంలో గల వారి స్వగృహమునందు మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 30వ తారీఖున విజయనగరం జిల్లా కేంద్రంలో జరగనున్న వారి కుమారుడు వివాహ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానం పలికారు

# సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**- దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం**

**- దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసిన మంత్రి వర్యులు**

**- అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు స్థలాలు మంజూరు**

**- ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది**

**- ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ శత శాతం అమలు చేసాం**

టెక్కలి జూలై 20/(ఏల్లో సింగం)

దివ్యాంగుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్నట్లు గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు తెలిపారు. ఆదివారం టెక్కలి ఎంపీడీవో కార్యాలయంలో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ దివ్యాంగుల జీవితాలను సులభతరం చేయడానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. బ్యాటరీ మూడు చక్రాల వాహనాలు, వినికిడి యంత్రాలు, కృత్రిమ కాళ్లు వంటి ఉపకరణాల కోసం సుమారు రూ.3.50 కోట్ల నిధులను ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) కింద కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మంజూరు చేయడం హర్షణీయమని ఆయన అభినందించారు.టెక్కలి డివిజన్‌లోని ఆల్ ఇన్ కో సంస్థ తయారు చేసిన రూ.73 లక్షల విలువైన 352 ఉపకరణాలను దివ్యాంగులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా దివ్యాంగుల పింఛన్‌ను రూ.500 నుంచి రూ.6000కు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. కిడ్నీ, లివర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో మంచాన పడిన వారికి రూ.15,000 పింఛన్ అందజేస్తున్నామని గుర్తు చేశారు. జిల్లాలో దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ మోటార్ వాహనాలను అందించిన ఘనత కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకే దక్కుతుందని మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి అవసరమైన ఉపకరణాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇంకా అర్హులు మిగిలి ఉంటే తమదృష్టికి తీసుకురావాలనికోరారు. నకిలీ వికలాంగధ్రువ పత్రాలు సృష్టించి పింఛన్లు పొందడం వల్ల నిజంగా అంగవైకల్యం కలిగినవారికి అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సదరన్ ద్వారా పంపిణీ చేసిన వికలాంగ ధ్రువపత్రాలను సమీక్షించి, అర్హులైన వారి జాబితాను సచివాలయాల్లో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం దివ్యాంగులకు వినికిడి యంత్రాలు, మూడు చక్రాల వాహనాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

**ఇళ్ల స్థలాల పంపిణీకి లేఅవుట్లు సిద్ధం చేయండి**

**అధికారులను ఆదేశించిన మంత్రివర్యులు**

**అంజనాపురంలో స్థల పరిశీలన చేసిన మంత్రి**

పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి అనువైన స్థలాన్ని గుర్తించి గృహ నిర్మాణాల లేఅవుట్లను సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపుఅచ్చెన్నాయుడు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శ్రీనివాస్ నగర్ లోని అంచనా వ్యయం రూ.27 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లు, కాలువలకు, ఎన్ హెచ్ 16 నుండి అంజనాపురం మీదుగా సవర గోపాలపురం వరకు రూ. 1.98 లక్షలతో నిర్మించనున్న రహదారులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం టెక్కలి మండలం అంజనాపురంలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి అవసరమైన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క పేదలకు ఇల్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ ఆశయమని అన్నారు . అంజనా పురంలో అందుబాటులో ఉన్న స్థలాన్ని పేదలకు మూడు సెంట్లు చొప్పున ఇళ్లస్థలాలు పంపిణీకి అనుగుణంగా లేఅవుట్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా టెక్కలి చేరి వీధి సమీపంలో నాలుగు ఎకరాలు సేకరించి లేఅవుట్లు నిర్మాణం ద్వారా అర్హులైన పేదలకు మాత్రమే ఇండ్ల స్థలాలు పంపిణీకి చర్యలు చేపట్టాలని ఆర్డిఓ ఎం కృష్ణమూర్తినీ ఆదేశించారు.



**గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించలేదు**



గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో ఐదేళ్లపాటు కనీసం మౌలిక వసతులు కల్పించలేదని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం టెక్కలి మండలం ఆంజనేయ పురంలో గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమం వివరించారు. గతంలో తాను మంత్రి గా ఉన్నప్పుడు రహదారులు మంజూరు చేశానని ప్రభుత్వం మారడంతోఐదేళ్లపాటు వాటిని పూర్తి చేయకుండా వదిలేసారని ఆరోపించారు.రైతుల ప్రయోజనం కోసం లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేసిన వాటిని కూడా ఐదేళ్లపాటు పట్టించుకోలేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గ్రామాల్లో పర్యటించి సమస్యలు గుర్తించివాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. వారికున్నటువంటి ఒక ఛానల్, పత్రికలో అసత్యలు రాస్తున్నారని మండిపడ్డారు. ఈ నెలలోనే వితంతు పింఛన్లు అందిస్తామని వెల్లడించారు.కార్యక్రమంలో తెదేపా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ, ఇంచార్జ్ జిల్లా దివ్యాంగుల సంక్షేమ సహాయ సంచాలకులు ఎల్.వి. ఎన్.శ్రీధర్ రాజా, ఆర్డీవో ఎం.కృష్ణ మూర్తి, డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఎస్.రామ కృష్ణ, ఎంపిడిఓ ఫణీంద్ర కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు, పాల్గొన్నారు.

# మిథున్ రెడ్డి అరెస్ట్ తో వారి ఆత్మలు శాంతిస్తాయి.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**- అవినీతి సొమ్ము కక్కిస్థాం.. మద్యం బాధితులకు న్యాయం చేస్తాం**

**- 18వ డివిజన్ గుల్జార్ పేటలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం**

**- మాజీ ఎమ్మెల్యే, మేయర్ కోవిడ్ ను అడ్డం పెట్టుకుని దోచుకున్నారాన్న ఎమ్మెల్యే**

వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుతో గత ఐదేళ్లలో కల్తీ మద్యం తాగి చనిపోయిన వారి ఆత్మలు శాంతించాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని 18వ డివిజన్ గుల్జారుపేటలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ఆయన ప్రజలకు వివరించారు. నగరంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. సంక్షేమ పథకాలపై అన్ని చోట్ల ప్రజల నుంచి వర్షం వ్యక్తం అయింది. కొన్ని చోట్ల సమస్యలు కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి సంతకం తోనే ఐదు కీలక హామీలు నెరవేర్చారన్నారు. గతంలో అబద్ధాలు చెప్పి ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చే రాష్ట్రాన్ని నాశనం చేసి పెట్టి పోయారన్నారు. ఇప్పుడిప్పుడే పరిస్థితి గాడిలో పడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చొరవ వలన 9.50 లక్షల కోట్ల పెట్టుబడులు 8.5 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. సూపర్ సిక్స్ లో అత్యంత కీలకమైన అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని కూడా పథకాన్ని కూడా ఈ నెలాఖరులోపు అమలు చేస్తామన్నారు. కేంద్రం ఇచ్చే 6000 రూపాయలు ఎప్పుడు రైతుల ఖాతాల్లోకి జమవుతుందో ఆ రోజే రాష్ట్ర ప్రభుత్వం సహాయం కూడా అంతుందన్నారు. వచ్చేనెల 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. నగరంలో తాను అభివృద్ధి చేస్తుంటే మాజీ ఎమ్మెల్యే తో పాటు మేయర్ విమర్శలు చేస్తున్నారన్నారు. ఏడాది కాలంలో కనీసం ఒక చిన్న డ్రైనేజీ కూడా తీయని నాయకులు మా గురించి విమర్శలు చేస్తున్నారన్నారు. చివరకు కోవిడ్ ని కూడా అడ్డం పెట్టుకొని అక్రమంగా దోచుకున్నారన్నారు. ఏడాది కాలంలోనే 118 కోట్ల రూపాయలతో నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. మరోవైపు మిథున్ రెడ్డి అరెస్టుపై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందించారు. గత ఐదేళ్లలో నాసిరకం మద్యంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడానికి వైసిపి నాయకులు కారణమయ్యారన్నారు. అందుకే ఈరోజు వారు ఒక్కొక్కరుగా అరెస్ట్ అవుతున్నారన్నారు. నాసిరకం మద్యం తాగి చాలామంది చనిపోయారని మహిళల తాళిబొట్లు తెంచిన కర్కసులు వైసిపి నాయకులు అంటూ దగ్గుపాటి కామెంట్ చేశారు. ఈరోజు మిథున్ రెడ్డి అరెస్టుతో వారంతా సంతోషంగా ఉన్నారని అయితే వారు తిన్న అవినీతి సొమ్మును కక్కించి మా కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతున్నారన్నారు. కచ్చితంగా తెలుగుదేశం ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ నాయకులు ముస్తాక్, ఖలందర్, హసీనా, సికిందర్,



టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మెన్ నూర్ మహమ్మద్, టిడిపి సీనియర్ నాయకుడు నాగన్న, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, బొమ్మినెని శివ, వాల్మీకి సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మణి రవి, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు చేపల హరి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాలార్ భాష, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, టిడిపి నాయకులు పోట్ల రవి, దాడి మల్లికార్జున, దాడి శ్రీనివాస్ చౌదరి, మల్లెల దుర్గేష్, దాడి రమేష్, నరేంద్ర చౌదరి, ఈడీగ నాగభూషణ, వడ్డే భవాని, రమాదేవి, కరణం ప్రతాప్, అంజి, శ్రీనివాస్ గౌడ్, డిష్ ప్రకాష్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి ముద్దుబిడ్డ మన్యం ప్రభాకర్ కి జన్మదిన వేడుకలు నిర్వహించిన మదనపల్లి వాల్మీకి సంఘం నాయకులు




మదనపల్లి: జూలై 20/(ఏల్లో సింగం)

వాల్మీకి ముద్దు బిడ్డ చికిలుబైలు టీడీపీ సర్పంచ్ మరియు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తెలుగుదేశం వీరాభిమాని అయినటువంటి మండ్యమ్ ప్రభాకర్ ఆర్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలకుంట్ల హరి బాబు వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ నియోజకవర్గ ప్రజల అండదండలతో ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో వర్ధిల్లా లని కోరుకుంటున్నాను వాల్మీకుల సమస్యలపై నిత్యం శ్రమిస్తూ సమస్యల కోసం పోరాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగే వాల్మీకి పోరాటాన్ని ముందుగా నిలబడుతూ మన్యం ప్రభాకర్ కి ఆకలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికి వారి కుటుంబానికి ఉండాలని కోరుకుంటూ మీ వాల్మీకు సంగం సోదరుడు

# చదువులతోపాటు క్రీడలకు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది

**-జిల్లాస్థాయిలో బ్యాడ్మింటన్ విజేతలకు ఎమ్మెల్యే దగ్గుపాటి అభినందనలు**

**- రాష్ట్రస్థాయిలో అనంతపురం జిల్లా పేరును నిలబెట్టాలన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- జిల్లాస్థాయి విజేతలకు బహుమతుల ప్రధానం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అనంతపురం**

చదువులతోపాటు క్రీడలకు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని నాయక్ నగర్ లో ఉన్న స్మాస్ అకాడమీ లో గత నాలుగు రోజులుగా జరుగుతున్న బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం ముగిసాయి. బ్యాట్మింటన్ ఛాంపియన్ షిప్ 2025లో గెలుపొందిన క్రీడాకారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, పోటీల నిర్వాహకులు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రాథమిక స్థాయి నుంచే క్రీడలకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. పాఠశాలలో చదువులతోపాటు క్రీడలకు కూడా అధిక ప్రోత్సాహం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. వీరంతా రాష్ట్రస్థాయిలో బాగా రాణించి అనంతపురం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. విద్యార్థులకు చదువులు ఎంత ముఖ్యమో వారికి క్రీడలు కూడా అంతే ముఖ్యమన్నారు. తల్లిదండ్రులు కూడా కేవలం చదువులపై మాత్రమే ఒత్తిడి చేయకుండా క్రీడల వైపు కూడా తమ పిల్లలని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. క్రీడల్లో రాణిస్తే చదువులో కూడా వారు రాణించే అవకాశం




ఉంటుందన్నారు. పిల్లలని సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచి క్రీడల వైపు మొగ్గు చూపేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ బి బుగ్గయ్య చౌదరి జనరల్ సెక్రెటరీ జయ్ కుమార్, అనంతపురం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి నాయకుడు సాకే జయప్ప తదితరులు పాల్గొన్నారు.

## 110ఏళ్ల ఉన్న ఆర్ట్స్ కళాశాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను

**- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటన**

**- ఆర్ట్స్ కళాశాలలో కోటి 29లక్షలతో తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ**

**- మంత్రి నారా లోకేష్ విద్యాశాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్న ఎమ్మెల్యే**

**అనంతపురంజూలై 20(ఎల్లో సింగం ప్రతినిధి):**

విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చిన తర్వాత అనేక సంస్కరణలు తీసుకొచ్చారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఇవాళ నూతన తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ, అధ్యాపకులు, టిడిపి నాయకులతో కలిసి ఆయన భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కోటి 29 లక్షల కళాశాల పీజీ అక్యుములేటెడ్ ఫండ్స్ తో ఈ భవనాల నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ 50 ఏళ్ల నుంచి ఇది షెడ్డుగా ఉందని ఈ సమస్యను తమ దృష్టికి తీసుకొచ్చిన వెంటనే



మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశామన్నారు. ఆయన కళాశాల తరగతుల గదుల నిర్మాణానికి కోటి 29 లక్షలు, హాస్టల్ భవనాల కోసం రెండు కోట్ల 45 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు వివరించారు. 110ఏళ్ల చరిత్ర ఉన్న ఆర్ట్స్ కళాశాలకు ఆడిటోరియం లేదని తన దృష్టికి తీసుకొచ్చారని దీనిని కూడా మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరయ్యేలా చూస్తామన్నారు. ఇప్పటికే నగరంలో 8పాఠశాలలను హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేశామని... దీనివలన 70 టీచర్ పోస్టులు అదనంగా వచ్చాయన్నారు. 10వేలకోట్ల రూపాయలతో తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి పేదల విద్య కోసం కృషి చేస్తున్నారన్నారు. విద్యాశాఖలో ఎదురవుతున్న అనేక సవాళ్లను ఛాలంజింగ్ గా తీసుకొని మంత్రి నారా లోకేష్ ముందుకెళ్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ కు ఘన సన్మానం

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐ ఎన్ టి యు సి జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ , రాష్ట్ర శ్రమశక్తి అవార్డు గ్రహీత ఆర్ పి జయప్రకాష్ ను రాజోలి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి మధుబాబు మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఘనంగా సన్మానం చేశారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. తదనంతరం జయప్రకాష్ ను శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు మాట్లాడుతూ జయప్రకాష్ రాజోలి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి సూపర్ వైజర్ గా పనిచేసి జిల్లా లోనే ప్రథమ స్థానంలో కి తెచ్చారని ఆయన అన్నారు. మండల పరిధిలో ప్రతి గ్రామంలో టిబి ప్రోగ్రామ్ లను నిర్వహించి ప్రజలకు క్షయ వ్యాధి పై అవగాహన కల్పించారు అని ఆయన చెప్పారు. తనకు కేటాయించిన టార్గెట్ కు పైగా టిబి కేస్ లను చేయించి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నుండి ఎన్నో అవార్డులు, రివార్డులు, ప్రశంసా పత్రాలు తీసుకుని రాజోలి పి హెచ్ సీ కు మంచి పేరు తెచ్చారని ఆయన వెల్లడించారు. జయప్రకాష్ లాగే అందరూ కష్టపడి పనిచేసి రాజోలి పి హెచ్ సీ కి మంచి పేరు తేవాలని, మీకు ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాలని రాజోలి మండల





ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి మధుబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ హెలెన్, రామక్రిష్ణ, రంజిత్ కుమార్, చంద్రమోహన్,ఎమ్ ఎల్ హెచ్ పి వెంకటేశ్వరమ్మ, నర్సింగ్ ఆఫీసర్ శ్రీలత, మంజుల, ఏ ఎన్ ఎమ్ లు సుజాత, శిరీష, నిర్మల, మద్దమ్మ, కిస్టమ్మ, సువర్ణ, ఆశా కార్యకర్తలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇందుకూరుపేట లో అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే శిరీష దేవి జన్మదిన వేడుకలు

**దేవీపట్నం జూలై 20(ఎల్లో సింగం ప్రతినిధి):**

రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి జన్మదిన వేడుకలు అల్లూరి జిల్లా దేవీపట్నం ఇందుకూరుపేట స్థానిక బస్టాండ్ సెంటర్లో ఇందుకూరిపేట సొసైటీ చైర్మన్ మాగాపు బాబురావు, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోళ్ళ చంటిబాబు, రంపచోడవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జొన్నల నాని, మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్ రావు, ముండ్రు మధుసూదన రావు టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజువేడుకలు కార్యక్రమం నిర్వహించడం జరిగినది ముందుగా అభిమానుల సమక్షంలో కేకును కట్ చేసి మిరియాల శిరీష దేవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం టిడిపి నాయకులు మా గాపు బాబురావు తైలం గంగాధర్ రావు గొళ్ల చంటిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పాలన ధ్యేయంగా పాలన కొనసాగించడమే లక్ష్యంగా నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని తెలిపారు అభివృద్ధి అంటే ఏమిటో సంవత్సరంలోనే మిరియాల శిరీష దేవి చూపించారని అందరి చల్లని దీవెనలతో శిరీష దేవి గారి పుట్టినరోజు వేడుకలు మరెన్నో సంతోషంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి





చవళం శివరామకృష్ణ, కీర్తి గంగరాజుకారం పోశమ్మ,, కొత్తపల్లి సత్యనారాయణ, పీరుగాని యేసు పల్లపాటి నాగేశ్వరరావు చల్లా బత్తుల సూర్యనారాయణ , సామిరెడ్డి రామకృష్ణ, జొన్నల శ్రీనివాస్ కుమార్, వాసు,మల్లేష్,కర్రి రాజీవ్,డబ్బా నాని, పాతాళ పండు, రంపచోడవరం నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ పండు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అయినాల శ్రీనివాస్, జనసేన నాయకులు మట్టా పెద్దకాపు, కొత్తపల్లి సతీష్, అయినవిల్లి భద్రం కూటమి నాయకులు టిడిపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభయ భవిత ఫౌండేషన్ కుప్పం గురుకుల పాఠశాల లో విద్యార్థులకు రక్షణ కొరకై అవగాహన కార్యక్రమం విరమణ

**కుప్పం: జూలై 20/(ఏల్లో సింగం)**

అభయ భవిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుప్పం గురుకుల స్కూల్ మరియు కాలేజీ నందు ఈరోజు ఆడపిల్లల రక్షణ, జీవిత నైపుణ్యాల పైన అవగాహనా కార్యక్రమం జరిగింది, కార్యక్రమం లో ఆడపిల్లలు అప్రమత్తంగా ఎలాఉండాలి,భద్రతకోసం ఉపయోగించవలసిన సామాగ్రి, అనుచిత స్పర్శ నువ్యతిరేకించడం లాంటి దశ సూత్రలను అభయ భవిత అనే నినాదం తో కోఆర్డినేటర్ టి వి రమణ వివరించారు. 484 పిల్లలలో మంచి చైతన్యం కలిగిందని కుప్పం ప్రజా సేవా ఫౌండేషన్ చైర్మన్ మరియు నియోజకవర్గ చైర్మన్ యం. శివాజీ కే. శరవణ కుప్పం ప్రజాసేవ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ మరియు ఎన్ హెచ్ ఆర్ సి డిస్ట్రిక్ట్ టీమ్ స్థానిక సహకారం తో నిర్వహించడం జరిగింది.



# కాపు సమస్యల పై దశల వారి ఉద్యమం

## మూడుప్రాంతాలలోబహిరంగ సభలు రాష్ట్ర కాపు జే ఏ సి అధ్యక్షులు -చందు జనార్ధన్

**విజయవాడ, జులై 20(ఎల్లో సింగం ప్రతినిధి):** బీసీ రిజర్వేషన్ కోసం పోరాడాలని రాష్ట్ర కాపు జె.ఎ.సి. సమావేశం తీర్మానించిది. కాపు, బలిజ, తెలగ, ఒంటరి, తూర్పు కాపు, మున్నూరు కాపు సమస్యల పై దశల వారి ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తున్నట్లు రాష్ట్ర కాపు జే ఏ సీ ఆధ్యక్షులు చందు జనార్దన్ తెలిపారు. ఆదివారం విజయవాడ లో సంఘాల నాయకులు, ప్రతినిధులు, యూనియన్ ,ఉద్యోగసంఘులు, రాధ రంగా మిత్రమండలి, వ్యాపారదిగ్గజాలు 325 మంది నాయకత్వం పాల్గొన్నగా, 12 తీర్మానాలను సమావేశం ఆమోదించింది.

తీర్మాణాలు:

1)కాపు తెలగ బలిజ ఒంటరి కులాలకు ప్రత్యేక బీసీ రిజర్వేషన్ కల్పించాలని 2) సమస్యల పరిష్కారంకోసం దశలవారి ఉద్యమం జిల్లా, డివిజన్, మండల స్థాయి సమావేశాలు అనంతరం విజయవాడ, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలలో బహిరంగ సభలు 3)రాష్ట్రం లో కాపు వర్గాలపై జరిగే దాడులను అరికట్టాలని 4)కృష్ణా జిల్లాకు, ఐకాన్ బ్రిడ్జ్ కు స్వర్గీయ వంగవీటి మోహనరంగా పేరు నామకరణం చెయ్యాలి, కృష్ణదేవారాయలు జయంతిని ప్రభుత్వం ఆదికారికంగా నిర్వహించాలి. 5)కాపు కార్పొరేషన్ కు ప్రతి సంవత్సరం 3000 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలి 6)హామీ మేరకు రెండు ఎకరాల్లో కాపు భవనాల నిర్మాణాలు పూర్తి చెయ్యాలి 7)కూటమి ప్రభుత్వం కాపులకు దామాషా ప్రకారం రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత నివ్వాలి 8)కాపు ఉద్యోగస్తులకు పోలీస్, రెవిన్యూ లాంటి ప్రాధాన్యత గల శాఖల్లో పోకల్ స్థానాల్లో పోస్టింగ్ లు ఇవ్వాలని ఉద్యోగుల అణచివేత పై సరైన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి.

9)రాష్ట్ర విభజన నేపద్యం లో తెలంగాణనుండి ఏపీ లో కలిసిన 7 ముంపు మండలాల మున్నూరు కాపు కుటుంబ సభ్యుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని 10) యం.యస్.యం.ఇ.లో యస్.సి, యస్.టి, బి.సి, మైనారిటీ మహిళలకు ఇచ్చే సబ్సిడీ 40శాతం కాపు, తెలగ, బలిజ, ఒంటరి మహిళల అమలు పనిచేయాలని. ఓ.యం.యస్22ను సవరించాలని. 11) రాజధాని ఆమరావతి లో కాపు భవనానికి 5 ఎకారాలు కేటాయించాలి. 12) స్వాతంత్ర సమరయోధుడు కన్నెగంటి హనుమంతు, కృష్ణదేవరాయలు బారీ విగ్రహాలను ఆమరావతి రాజధానిలో ఏర్పాటు చేయాలి కోరారు.

ఈ కార్యక్రమంలో ముత్యాల రామదాసు, పోరు మామిళ్ల ఈశ్వర్ , సుంకర సాంబశివరావు (అల్లుడు), కొండిశెట్టి రాజేందర్ (ఐకాన్ గ్రూప్),,గళ్ళ సుబ్రహ్మణ్యం , గంటా సాయి వరప్రసాద్ , తిరుమలశెట్టిరెడ్డి శేఖర్ రాయల్( రాయల్ పీపుల్ ఫ్రంట్), రాజనాల బాబ్జీ, అలా తారక రామారావు, చందు భావ నారాయణ, ఇమడా బత్తుల నరహరి, పెన్నేటి దామోదర్, తోట కూర వెంకటరమణ, ఒతుకోలు మార్కండేయులు, చలమల శెట్టి




శ్రీనివాసరావు, కమ్మెల రజిని శ్రీనివాసరావు, సోమరౌతు రామకృష్ణ, ఆర్ వి రామారావు (బాబీ), బోగిశెట్టి శశి భూషణ్, ముళ్లపూడి నాగేశ్వర రావు, ఎర్రంశెట్టి రాము, జొన్నా రాజేష్,కంది నాయుడు, నెలబండ్ల బాల, మసాబత్తుల శ్రీనివాస్, ధర్మారావు, ఆర్జా పాండు రంగారావు, శీతాలం రాంబాబు, ఐ.విజయ కుమార్,అల్లం రంగనాయకులు, తన్నీరు శివశంకర్, పెద్దిశెట్టి వేంకట హనుమంత రావు ,లంకా రాంబాబు, సీ హెచ్ నరసింహారావు, మొగిలి వెంకట సుబ్బారావు, తుపాకుల మహేష్, ఆకుల తిరుమలరావు, వెంపటి శ్రీనివాసరావు, భీమి శెట్టి గణేష్ బాబు, సి హెచ్ కోటేశ్వర రావు, ఏ సత్యనారాయణ, మహంతి వాసుదేవరావు, వాసా ఆదినారాయణ బాబు, తోట వెంకటేశ్వర రావు, కొండవీటి ఈశ్వర రావు, లింగం శెట్టి నరేంద్ర బాబు, ఎస్ పవన్ కుమార్, యర్రంశెట్టి రమేష్ బాబు, దాసరి దుర్గా మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అమ్మవారికి ఆషాడ మాస సారె సమర్పణ మహోత్సవం

### -ముఖ్యఅతిధిగా పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి

### -అమ్మవారి అశీసులు రాష్ట్ర ప్రజలందరి పై ఉండాలి - వెలంపల్లి

**విజయవాడజులై 20(ఎల్లో సింగం ప్రతినిధి):** విజయవాడ పశ్చిమలో పలు చోట్ల అమ్మవారికి ఆషాడ మాస సారె సమర్పణ మహోత్సవం అత్యంత వైభవంగ జరిగింది. ఈ కార్యక్రమాలలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిధిగా పాల్గొన్ని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ ఆషాడ మాసంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అమ్మవారికి భక్తి శ్రద్దలతో భక్తులు సారె పేరుతొ రకరకాల కానుకలు సమర్పిస్తారని మరియు తమ మొక్కులను చెల్లించుకుంటారన్నారు. అమ్మవారికి సారెను ఇవ్వడం వల్ల పంటలు బాగా పండుతాయని, ఆరోగ్యంగా ఉంటామని, సుఖ సంతోషాలతో ఉంటారని భక్తుల నమ్మకమ్మన్నారు. అమ్మవారిని తమ ఇంటి ఆడపడుచుగా భావించి పిల్లాపాపలతో సహా తరలివచ్చి భక్తులు సారెను సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అమ్మవారి అస్సిసులు రాష్ట్ర ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నారు.స్థానిక 48వ డివిజన్, వాగు సెంటర్, దుక్క ఎల్లయ్య వీధిలోని వైసిపి నాయకుడు దుక్క హరి భాస్కర్ నివాసం నందు అమ్మవారికి ఆషాడ మాస సారె సమర్పణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు.స్థానిక 48వ డివిజన్, బంగారయ్య కొట్టు సందు లోగల వైసిపి నాయకుడు పిళ్ల సూరిబాబు (జగ్గు) నివాసం నందు అమ్మవారికి ఆషాడ మాస సారె సమర్పణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్



వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు.స్థానిక 38వ డివిజన్ రవి చెట్టు సెంటర్ వద్ద శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం పాలకమండలి సభ్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి ఆషాడ మాస సారె సమర్పణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. కార్యక్రమంలో పలకమండలి చైర్మన్ బొమ్ము మధు, సభ్యులు నాగోతి విజయ నిర్మల, రాంపిళ్ల వాసు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ఘన స్వాగతం

**తిరుపతి,జులై 20(ఎల్లో సింగం ప్రతినిధి):** తిరుపతికి విచ్చేసిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులు మంత్రికి ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లాలో జరుగుతున్న రహదారుల అభివృద్ధి పనుల పురోగతి గురించి అధికారులను ఆరా తీసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. రేపు మధ్యాహ్నం గూడూరు నియోజకవర్గంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి %ణజు% శ్రీనివాస్, తిరుపతి రూరల్ %ణజు% శైలజ, పుత్తూరు %ణజు% అమరనాథ్ రెడ్డి, చంద్రగిరి %ణజు% శ్రీనివాస్, చిత్తూరు %బాజు% సురేష్, తిరుపతి %జుజు% రాజా నాయక్, ప్రభాకర్



తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమతి మిరియాల శిరీష భాస్కర్ జన్మదినవేడుకలను ఘనంగా నిర్వహించిన కూనవరం టీడీపీ పార్టీ నాయకులు



**రంపచోడవరం జులై 20(ఎల్లో సింగం ప్రతినిధి):** నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష భాస్కర్ జన్మదిన వేడుకలను కూన వరం మండలం లో క్లస్టర్ ఇంచార్జి కొక్కిరేణి ఆదినారాయణ మాజీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హాస్పిటల్ లో ఉన్న రోగులకు పాలు పండ్లు బ్రెడ్ బిస్కెట్లు పంపిణీ చెయ్యడం జరిగింది ఎమ్మెల్యే మిరియాల శిరీష ఈ సంవత్సర కాలంలో నియోజకవర్గం ను అభివృద్ధి పరంగా సంక్షేమ పరంగా సామజిక సేవ పరంగా ముందుండి నడిపిస్తున్నారు గోదావరి వరదల సమయంలో విలీన మండలాల్లో ప్రజలకు ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యే చెయ్యలేనటువంటి సేవ చేశారు ఆపద అంటూ వారి వద్దకు వెళితే మేమున్నాం అంటూ ఎమ్మెల్యే మిరియాల శిరీష మఠం విజయ్ భాస్కర్ ఆదరించి ఆర్ధికంగా సమయం చేసి పేద ప్రజలకు అండగా ఉంటూ భరోసా కల్పిస్తున్నారు పోలవరం నిర్వాసితుల సమస్యలు గురించి ప్యాకేజ్ గురించి అసెంబ్లీ లో మాట్లాడిన మొట్టమొదటి ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ ఇలా మరెన్నో మంచి పనులు చేస్తూ రంపచోడవరం నియోజకవర్గం లో మరిన్ని సంవత్సరాలు ఎమ్మెల్యే గా గెలుపొందాలని వారి సేవలను మరింత ఎక్కువ మందికి చెయ్యాలని మనస్ఫూర్తిగా దేవుడిని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో కూనవరం మండల టీడీపీ క్లస్టర్ ఇన్చార్జి కొక్కిరేణి ఆదినారాయణ కూనవరం మండలం మాజీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డిపాటి ప్రసాద్ కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హాస్పిటల్ డైరెక్టర్ చదలవాడ శివక్రిష్ణ కో ఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్ అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ సీనియర్ నాయకులు నోముల సత్యనారాయణ కర్నాటి శ్రీనివాస్ శావిలి రాజేశ్ యడ్ల రాంబాబు కాచవరం గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బొల్లి హరీష్ కాచవరం బూత్ ఇంచార్జి దగ్గుబెల్లి వినోద్ యూనిట్ ఇంచార్జి చింతం సాయి కిరణ్ యువత నాయకులు సాని రాజా రవీంద్ర బొల్లి వంశీ టేకుబాక బూత్ ఇంచార్జి వెల్లంకి వెంకన్న యూనిట్ ఇంచార్జి మడకం చిన్ని తెల్లం సురేష్ తొండ శ్రీను నస్కూరి రవి నస్కూరి సతీష్ నాగు కొవ్వాల నాగరాజు హాస్పిటల్ సూపరిండెంట్ మహేష్ కుమార్ డాక్టర్ తేజ తదితరులు పాల్గొన్నారు

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in